క్లుప్తంగా

చీరలతో అలంకరణ

పెద్దతిప్పసముద్రం: స్థానిక పార్వతీ సమేత విరూపాక్షేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం లక్ష్మీ అమ్మవారిని చీరలతో ప్రత్యేకంగా అలంకరించారు. అన్నమాచార్య ప్రాజెక్టు హేమమాలిని బృందం సంకీర్తనలు ఆలపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వినికిడి యంత్రాల పంపిణీ

పీలేరు రూరల్: స్థానిక రాజీవ్ నగర్ కాలనీలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాలనీ చిన్న, మాజీ ఎంపీటీసీ నాగరాజ నాయక్‌లు పలువురికీ వినికిడి యంత్రాలు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సహకారంతో సహాయ కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం రత్నం, రెడ్డెమ్మ, ప్రభావతమ్మ, విజయమ్మ, వై.ఎ.ఆర్.రెడ్డిలకు వినికిడి యంత్రాలు అందజేశారు.

ఎలక్ట్రికల్ బస్సులు

మదనపల్లె సిటీ: మదనపల్లె–తిరుపతి మధ్య నడిచే ఎలక్ట్రికల్ నాన్‌స్టాప్ బస్సులను నాలుగు చోట్ల నిలప నున్నట్లు ఆర్టీసీ–2 డిపో మేనేజర్ ఆర్‌సి.నిరంజన్ తెలిపారు. వాల్మీకీపురం, కలికిరి, పీలేరు, భాకరాపేటల్లో బస్సులు ఆగుతాయన్నారు. వాల్మీకీపురానికి రూ.50, కలికిరికి రూ.90, పీలేరుకు రూ.130, భాకరాపేటకు రూ.180, తిరుపతికి రూ.260గా టిక్కెట్ ధర నిర్ణయించినట్లు తెలిపారు.

నేడు పింఛన్ల పంపిణీ

గుర్రంకొండ: మండల కేంద్రమైన గుర్రంకొండలో శనివారం కొత్తగా మంజూరైన పింఛన్లు ఎమ్మెల్యే పంపిణీ చేస్తారని ఎంపీడీవో వెంకటేశులు తెలిపారు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ స్థానిక తెలుగు జెడ్పీ హైస్కూల్ ఆవరణలో నిర్వహించే ఈ కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పక హాజరుకావాలని ఆయన కోరారు.

క్రికెట్ టోర్నమెంట్

పెద్దతిప్పసముద్రం: మండలంలోని టి.సదుంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన గ్రామ వలంటీర్ జయచంద్ర జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ నెల 17 నుంచి 18 వరకు జరిగే ఈ టోర్నీలో విజేతలకు వరుస బహుమతులుగా రూ. 22,222, రూ.11,111, రూ.5,555లు దాతలు అందజేస్తారన్నారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌కు రూ.1,111లు, మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌కు రూ.555 నగదు బహుమతిగా ఇస్తారన్నారు. పాల్గొనే వారు 9740658184 నంబర్‌కు సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

అవగాహనా సదస్సు

వాల్మీకిపురం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్ తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో వైద్య సిబ్బంది, వలంటీర్లకు జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు, వలంటీర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, గృహసారథులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఇంటింటా పర్యటించి అనారోగ్యంతో ఉన్న వారికి గుర్తించాలన్నారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ సేవలపై వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఫిరోజ్ ఖాన్, డాక్టర్లు మానస, కీర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాలతో చిన్నారులకు రక్షణ

కలికిరి: వ్యాధి నిరోధక టీకాలతో చిన్నారులకు ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ ఉంటుందని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి డాక్టర్ ఉషశ్రీ అన్నారు. మండలంలోని పల్లవోలు, మర్రికుంటపల్లి విలేజ్ క్లినిక్‌లను శుక్రవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ ఇంద్ర ధనుస్సు కార్యక్రమంలో భాగంగా అర్హత కలిగిన పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం విలేజ్ హెల్త్ క్లినిక్‌లో రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మరక్షణ విద్య అవసరం

మదనపల్లె సిటీ: ప్రతి విద్యార్థి ఆత్మరక్షణ విద్య అభ్యసించాలని స్థానిక వన్‌టౌన్ సీఐ మహబూబ్‌బాషా అన్నారు. స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో కరాటేలో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు శుక్రవారం ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ సురేష్, అధ్యాపకులు విష్ణుప్రియ, మోహన్‌వల్లి, జ్యోతి, వనజ, మోహన్‌బాబు, ఖాజావల్లి పాల్గొన్నారు.

సామాజిక అంశాలపై అవగాహన



విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న జేసీ

పీలేరు: విద్యార్థులు విద్యతోపాటు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ అన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక సీఎస్ఆర్ కళాశాలలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై రైతులు, మహిళా సంఘాలు, నిరుద్యోగ యువతకు శుక్రవారం అవగాహన కల్పించారు. విషయం తెలుసుకున్న జేసీ ఫర్మాన్ అహమ్మద్ నిరుద్యోగ యువతను పిలిపించి అభినందించారు.

అర్హతే ప్రామాణికంగా పింఛన్ల అందజేత

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



కేవీపల్లెలో లబ్ధిదారులకు నూతన పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

కేవీపల్లె: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి సారథ్యంలో వర్గ విభేదాలు లేకుండా అర్హతే ప్రామాణికంగా పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నూతన పింఛన్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేవీపల్లె మండలానికి కొత్తగా 389 పింఛన్లు మంజూరైనట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఎవరైనా పింఛనుదారులు చనిపోతే జన్మభూమి కమిటీ సభ్యులు సూచించినవారికే దక్కేవన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరమ్మ, జెడ్పీటీసీ గజ్జెల శృతి, వెంకటరమణారెడ్డి, యల్లయ్య, వైఎస్సార్‌సీపీ యూత్ కన్వీనర్ గజ్జెల శీన్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, జయరామచంద్రయ్య, సైఫుల్లా, యర్రమరెడ్డి, పి. ద్వారకనాథరెడ్డి, మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

419 పింఛన్ల పంపిణీ

వాల్మీకిపురం: జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొత్తగా మంజూరైన 419 పింఛన్లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే శుక్రవారం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదల ఇంట వెలుగులు నింపుతున్నారన్నారు. పింఛను అందనివారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జడ్పీటీసీ నిర్మల, సర్పంచి గంగులమ్మ, చింతల ఆనందరెడ్డి, చింతల శివానంద రెడ్డి, నీళ్లభాస్కర్, కేశవ రెడ్డి, వెంకట్రమణ, కిరణ్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీది చేతల ప్రభుత్వం



లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా, ఎంపీపీ రెడ్డెమ్మ తదితరులు

మదనపల్లె : వైఎస్సార్ సీపీది మాటల ప్రభుత్వం కాదు.. చెప్పింది చేసి చూపించే ప్రభుత్వం. అని ఎమ్మెల్యే నవాజ్ బాషా అన్నారు. పట్టణంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం కింద ఓటీఎస్‌కు దరఖాస్తు చేసుకున్న 1,245 మందికి శుక్రవారం రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేశారు. ఎంపీపీ రెడ్డెమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 1983 నుంచి 2011 మధ్య రుణం తీసుకుని ఇళ్లు నిర్మించుకున్న వారికి శాశ్వత హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ఓటీఎస్ పథకాన్ని అమలుచేస్తోందన్నారు. ఈ పత్రాలు పొందినవారు అవసరమైతే ఇళ్లను అమ్ముకోవచ్చని, బ్యాంకులో తనఖా పెట్టుకోవచ్చన్నారు. 40 ఏళ్ల అనుభవం అని గొప్పలు చెప్పుకునే చంద్రబాబు...మాయమాటలు చెప్పి ప్రజలను మోసగించారని, అమలుగానీ హామీలిచ్చి అటకెక్కించడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో 371 కోట్ల కుంభకోణానికి పాల్పడి దొరికిపోయి జైలుకెళ్తే ముఖ్యమంత్రిని బాధ్యుడిని చేయడం ఎంతవరకు సబబన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి, డిష్‌రమణ, నందిని తాజ్, సర్పంచులు దండుకరుణాకర్‌రెడ్డి, సిద్దల దీపా, వెంకటరమణ, పోతబోలు ఈశ్వరయ్య, లక్ష్మీదేవి, ఆర్‌బీకే చైర్మన్ కత్తిరాజు, జేసీఎస్ కన్వీనర్ పోతబోలునాగరాజ, కేశవరెడ్డి, బావాజాన్, జాన్‌బాబు, నంద, మునిశేఖర్, బావాజీ పాల్గొన్నారు.

మదనపల్లె : మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ధ్యేయంతో రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆహా క్యాంటీన్, మెప్మా అర్బన్ మార్కెట్‌ను ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్ పర్సన్ మనూజారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్‌కల్యాణ్ సంక్షేమాన్ని భరించలేక వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. టీడీపీ ప్రభుత్వంలో సున్నావడ్డీ పేరుతో మహిళలకు నామాలు పెట్టి, 2019 ఎన్నికల ముందు పసుపు, కుంకుమ పేరుతో మోసగించేందుకు ప్రయత్నించాడన్నారు. చైర్ పర్సన్ మనూజారెడ్డి మాట్లాడుతూ... ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఆహా క్యాంటీన్‌లో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నూర్‌ఆజం, తట్టిశ్రీనివాసులురెడ్డి, కే.ప్రమీల, డీఈ బండపల్లి శిరీష పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు



ములకలచెరువులో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

ములకలచెరువు: రాష్ట్ర ప్రభుత్వం పార్టీలకతీతంగా అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తోందని ఎంపీపీ సాయిలీల, సర్పంచ్ రహమత్‌బీ, ఎంపీటీసీ ఆయేషా అన్నారు. మండలంలోని ములకలచెరువు పంచాయతీలో ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి వారు పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటా తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ములకలచెరువు నల్లగుట్ట, ఇందిరానగర్, రాజీవ్‌నగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకు స్థాపన చేశారు. ములకలచెరువులో పార్టీ జెండా ఆవిష్కరించారు. విష్ణు, రెడ్డెప్ప, రవీంద్రారెడ్డి, మదుసూదన్‌రెడ్డి, రవిశేఖర్‌రెడ్డి, సదాశివప్ప, రఫి, చాంద్‌బాషా, రెడ్డిమౌలాలి, పాల్గొన్నారు.

ఆ భూములు రెవెన్యూ శాఖవే

హార్సిలీ హిల్స్ టౌన్‌షిప్ కమిటీ సమావేశంలో చైర్మన్ మురళి

బి.కొత్తకోట: బి కొత్తకోట మండలంలోని హార్సిలీ హిల్స్‌పై ప్రైవేట్ వ్యక్తులు, ప్రభుత్వ శాఖలకు కేటాయించిన భూములపై యాజమాన్య హక్కులు రెవెన్యూ శాఖకే చెందుతాయని మదనపల్లి ఆర్డీవో, టౌన్‌షిప్ కమిటీ చైర్మన్ ఎం ఎస్.మురళి స్పష్టం చేశారు. కొండపై జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలపై చర్యలు తీసుకోవడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ముందు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. అనంతరం తాగునీటి వ్యవస్థను ఆర్‌డబ్ల్యూఎస్‌కు అప్పగించడం, హార్సిలీ హిల్స్‌పై నివాసాలకు ఇంటిపన్ను, సీసీ కెమేరాల ఏర్పాటు, వీధి దీపాలు, ప్రమాద సూచికలు, ఇతరత్రా అంశాలపై తీర్మానాలు చేశారు.

వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ సాధనకు సహకరించండి

మదనపల్లె: ఆంధ్ర ప్రదేశ్‌లో వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ సాధనకు సహకరించాలని మదనపల్లె వాల్మీకి సంఘం అధ్యక్షుడు పులిశ్రీనివాసులు, తదితరులు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డికి విజ్ఞప్తి చేశారు. వాల్మీకుల స్థితిగతులు, ఎస్టీ పునరుద్ధరణ ఆవశ్యకతపై ఆయనతో చర్చించారు. స్పందించిన ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి.. తన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరయ్య, జయసింహ, యనమలనారాయణ, చంద్రశేఖర్, తలారిరమణ, మారన్నగారిరమణ, పాల్గొన్నారు.

ఇంటింటా సంక్షేమ సంబరం



పల్లెబాటలో అధికారులు, ప్రజా ప్రతినిధులు

పెద్దతిప్పసముద్రం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు ఇంటింటా సంబరాలు జరుపుకొంటున్నారని ప్రజా ప్రతినిధులు, నాయకులు మహమూద్, సుబ్బరాం, శివన్న, డ్రిప్ రమణ, వైస్ ఎంపీపీ పట్టెరిక శోభా, శంకర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో పల్లెబాట కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ గత నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన హామీలను క్షుణ్ణంగా వివరించారు. వారు మాట్లాడుతూ మళ్లీ ఇలాంటి సువర్ణ పాలన రావాలంటే ప్రజలంతా జగనన్నను, పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తమకశంకర్, కార్యం చంద్ర, రియాసత్ అలీఖాన్, ఆసిఫ్, అయూబ్ ఖాన్, సాదిక్, గంగాద్రి, మహబూబ్‌బాషా, ఫుజేల్, బాబు, రామక్రిషణ, కుంచే శీను పాల్గొన్నారు.

15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల

పెద్దతిప్పసముద్రం:పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు చేసినట్లు పంచాయతీ కార్యదర్శులు నాగరాణి, బాషా, సురేంద్రబాబు పేర్కొన్నారు. అంకిరెడ్డిపల్లి పంచాయతీకి రూ.81,720లు, బూచిపల్లికి రూ.87,627, బూర్లపల్లికి రూ.1,41,773, కందుకూరుకు రూ.2,57,527, కాట్నగల్లుకు రూ.1,45,362, మడుమూరుకు రూ.78,408, మల్లెలకు రూ.4,01,999, మద్దయ్యగారిపల్లికి రూ.1,55,103, పట్టెంవాండ్లపల్లికి రూ.1,33,788, పెద్దతిప్పసముద్రానికి రూ.3,01,485 రంగసముద్రానికి రూ.5,69,464, రాపూరివాండ్లపల్లికి రూ.1,98,839, సంపతికోటకు రూ.1,06,516, టి.సదుంకు రూ.2,90,740, తుమ్మరకుంటకు రూ.1,83,030, పులికల్లుకు రూ.2,07,491, కమ్మచెరువుకు రూ.6,34,795, నవాబుకోటకు రూ.6,09,246, పోతుపేటకు రూ.3,29,424, దేవప్పకోటకు రూ.2,03,998 నిధులు మంజూరైనట్లు కార్యదర్శులు పేర్కొన్నారు.

ఆటలతోనే విద్యార్థులకు ఆరోగ్యం

తంబళ్లపల్లె: విద్యార్థులకు ఆటలతోనే ఆరోగ్యం చేకూరుతుందని ఎంపీడీవో సురేంద్రనాథ్ తెలిపారు. తంబళ్లపల్లె ఉన్నత పాఠశాలలో స్కూల్‌గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్–14, 17 బాల, బాలికలకు శుక్రవారం ఆటలపోటీలు ప్రారంభించారు. అండర్–14 బాలికల విభాగంలో ఖోఖోలో కన్నెమడగు ఉన్నత పాఠశాల, కబడ్డీలో తంబళ్లపల్లె ఉన్నత పాఠశాల, బాలుర విభాగంలో కబడ్డీలో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో త్యాగరాజు, పీఈటీలు, పీటీలు పాల్గొన్నారు.

మల్లయ్య కొండ అభివృద్ధికి కృషి

తంబళ్లపల్లె: మల్లయ్యకొండ అభివృద్ధికి రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆర్‌డీఏపీపీఏ ఈడీ రమణప్రసాద్ అన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ మల్‌రెడ్డి, ఇన్స్‌పెక్టర్ రవికిరణ్‌కుమార్‌రెడ్డిల ఆధ్వర్యంలో అధికారులు శుక్రవారం మల్లయ్య కొండను సందర్శించారు. స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈడీ రమణప్రసాద్ మాట్లాడుతూ దేవాదాయ, టూరిజంశాఖల ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గౌరమ్మగట్టు ఆలయం, వీరన్నగుహ, బగీరథచలం, నిశ్చెనకొండ స్థలాలను పరిశీలించామన్నారు. స్థలాల సేకరణ విషయమై దేవాదాయ, రెవెన్యూశాఖ అధికారులతో ఆయన చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం శాఖ అధికారి నాగభూషణం, డీఈఈ శ్రీనివాస్, రాజేష్, రమేష్, ఈవో రమణ, తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారం సద్వినియోగం చేసుకోండి

కేవీపల్లె : అంగన్‌వాడీ కేంద్రాల్లో పంపిణీ చేస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో రాజమ్మ పేర్కొన్నారు. పోషకాహార మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం లక్ష్మీరెడ్డిగారిపల్లె అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార విలువలపై అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ అన్నపూర్ణ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు నివాళి



విశ్వేశ్వరయ్యకు నివాళి అర్పిస్తున్న సిబ్బంది

బి.కొత్తకోట: స్థానిక నగర పంచాయతీ కేంద్రంలో భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి సిబ్బంది పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మేనేజర్ రమాదేవి, ఇంజనీర్లు ప్రణీత, అలేఖ్య, సరోజ్ బాషా రాజశేఖర్‌లను సిబ్బంది సన్మానించారు. టౌన్ ప్లానింగ్ అధికారి రెడ్డెమ్మ, కోదండరెడ్డి, ఎస్ఎస్.ఫయాజ్, నక్కా మహేష్, ముజీర్, సుంకు సబ్జీ, పవన్ పాల్గొన్నారు.

రసాయనాలు లేని వ్యవసాయమే ధ్యేయం

వాల్మీకిపురం: రసాయనాలు లేని వ్యవసాయమే మన ధ్యేయమని జిల్లా జేడీఏ చంద్రానాయక్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రామకృష్ణంరాజు అన్నారు. మండలంలోని వెలగపల్లిలో రైతు భాస్కర్ రెడ్డి పొలంలో డ్రాఫ్ట్ ప్రూఫింగ్ మోడల్‌ను వారు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఘన జీవామృతం వేసి ఆరు రకాల విత్తనాలు విత్తామన్నారు. భూసారం పెరగడంతోపాటు మంచి పోషకాలతో కూడిన ఆహార ఉత్పత్తులు లభిస్తాయని రైతులకు అవగాహన కల్పించారు. ఏవో హేమలతపాల్గొన్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురికి గాయాలు

మదనపల్లె : వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు గాయపడ్డారు. నిమ్మనపల్లె మండలం ముష్టూరుకు చెందిన మహబూబ్‌పీర్‌బాషా కుమారుడు ఎస్.మస్తాన్ (27) ద్విచక్ర వాహనంలో మదనపల్లెకు వచ్చి తిరిగి వెళ్తుండగా రాచవేటివారిపల్లెకు చెందిన రెడ్డిబాబు(29) ద్విచక్ర వాహనంలో ఎదురుగా వచ్చి ఢీకొన్నాడు. దీంతో మస్తాన్, రెడ్డిబాబులు గాయపడ్డారు. స్థానికులు మదనపల్లె ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించారు. తాలూకా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మదనపల్లె పట్టణం అమ్మచెరువుమిట్టకు చెందిన చంద్రశేఖర్, నీలావతిల కుమారుడు రెడ్డిప్రసాద్ (21) స్నేహితుడితో కలిసి ద్విచక్రవాహనంలో అంగళ్లలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీకి వెళుతుండగా అంగళ్లు వద్ద ఎదురుగా వచ్చిన కారు ఢీకొంది. ప్రమాదంలో రెడ్డిప్రసాద్‌కు గాయాలయ్యాయి. ముదివేడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

కలికిరి: మండలంలోని మర్రికుంటపల్లి పాతహరిజనవాడలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా పీడీ, డీపీఓ ధనలక్ష్మీ తనిఖీ చేశారు. ప్రీస్కూల్ కార్యక్రమాలు, రికార్డులు పరిశీలించారు. ప్రభుత్వం సరఫరా చేసే వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీపై విచారించారు.

మదనపల్లెలో నా భూమి -నా దేశం

మదనపల్లె : భాజపా ఆధ్వర్యంలో 'నా భూమి – నా దేశం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్రనాయకులు బండి ఆనంద్ తెలిపారు. కోర్టులో గంగమ్మ గుడి ఆవరణలో మట్టి సేకరించి శుక్రవారం అమ్మవారి దగ్గర పూజలు జరిపారు. ఆ మట్టిని ఢిల్లీకి పంపిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, జర్మన్‌రాజు, అజ్మతుల్లాఖాన్, పూలనాగరాజు, వేణు, హరికృష్ణ, పాల్గొన్నారు.

మట్టి వినాయక ప్రతిమను పూజిద్దాం



మట్టి ప్రతిమలను అందిస్తున్న హెచ్ఎం శ్రీదేవి

వాల్మీకిపురం: వినాయక చవితి వేడుకల్లో ప్రజలంతా బంకమట్టి, పసుపుతో తయారు చేసిన గణపతి ప్రతిమలను ప్రతిష్ఠించాలని జడ్పీ బాలికోన్నత పాఠశాల హెచ్ఎం శ్రీదేవి అన్నారు. పాఠశాలలో మట్టి పసుపుతో తయారుచేసిన ప్రతిమలను విద్యార్థులు శుక్రవారం తయారుచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రకృతిని కాపాడుకుంటే మానవ మనుగడ బాగుంటుందన్నారు. సుధారాణి, పర్వీన్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా జరుపుకోవాలి

గుర్రంకొండ: వినాయకచవితి పండగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ దిలీప్‌కుమార్ సూచించారు. అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో గ్రామపెద్దలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విగ్రహాలు ఏర్పాటు చేసేటపుడు పోలీసుల అనుమతులు తీసుకోవాలన్నారు. వినాయక విగ్రహాల నిమజ్జనం రోజున అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెద్దలు ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు.

20న గణేష్ ఊరేగింపు

పీలేరురూరల్: పీలేరు పట్టణంలో వైభవంగా నిర్వహించనున్న గణేష్ ఉత్సవాన్ని ఎస్‌వీ భక్తి ఛానల్‌లో ప్రసారం చేసేడా చూడాలని సర్పంచ్ డాక్టర్ హబీబ్‌బాషా శుక్రవారం కేవీపల్లెలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే పీలేరు నందు అత్యంత వైభవంగా ఈ నెల 20న గణేష్ ఊరేగింపు, నిమ్మజ్జనం జరుగుతుందన్నారు. వెంకటేశ్వర భక్తి చానల్ నందు ప్రసారం చేయడానికి అనుమతి ఇవ్వాలని ఆయన కోరారు. నాయకులు శ్రీనాథరెడ్డి, జయపాల్‌రెడ్డి, రమణ, అబీద్ పాల్గొన్నారు.

వేయి ప్రతిమల పంపిణీ

పీలేరు: పర్యావరణ పరిరక్షణలో భాగంగా భక్తులకు మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేస్తున్నట్లు సాయిబాబా బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వీరయ్య పేర్కొన్నారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో శుక్రవారం మట్టి వినాయక విగ్రహాలు ప్రదర్శించారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా పండగ రోజున స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద వేయి మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్‌రాజు, చందు, వివేక్, రవికుమార్ పాల్గొన్నారు.

మట్టి విగ్రహాల పంపిణీ

మదనపల్లె సిటీ: 'మట్టి వినాయకుని విగ్రహాలను పూజిద్దాం. పర్యావరణం కాపాడుదామని' డీవైఈఓ క్రిష్ణప్ప అన్నారు. స్థానిక బెంగుళూరు రోడ్డులోని జీఆర్‌టీ ఉన్నత పాఠశాలలో అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు శకుంతలమ్మ విద్యార్థులకు శుక్రవారం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. స్కౌట్స్, గైడ్స్ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. డివైఈఓ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు బంకమట్టి విగ్రహాలను పూజించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.మునిగోపాలకృష్ణ, ఎంఈఓ ప్రభాకర్‌రెడ్డి, జగన్‌మోహన్, నాగరాజ, రామచంద్రయ్య, కృష్ణకుమార్, తదితరులు పాల్గొన్నారు.

